https://teluguislam.net

# ఉపవాసాల విధింపు

**1వ అంశం :** ఇస్లాం ధర్మ ప్రాథమిక విధుల్లో ఉపవాసం కూడా ఒకటి

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بُنِيَ الْإِسْلَامُ عَلَى خَمْسٍ شَهَادَةِ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَأَنَّ مُحَمَّدًا رَسُوْلُ اللهِ، وَإِقَامِ الصَّلَاةِ، وَإِيْتَاءِ الزَّكَاةِ، وَالْحَجِّ، وَصَوْمِ رَمَضَانَ . رواه البخاري[1]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇస్లాం ధర్మం ఐదు విషయాలపై ఆధారపడి ఉంది. (1) అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (సల్లం) ఆయన దాసుడు మరియు ప్రవక్త అనీ సాక్ష్యం పలకటం (2) నమాజును స్థాపించటం (3) జకాత్ చెల్లించటం (4) హజ్ (యాత్ర) చేయటం (5) రమజాన్ ఉపవాసాలు పాటించటం. *బుఖారీ)1*

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ أَعْرَابِيًّا أَتَى النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ دُلَّنِيْ عَلَى عَمَلٍ إِذَا عَمِلْتُ دَخَلْتُ الْجَنَّةَ، قَالَ: "تَعْبُدُ اللهَ لَا تُشْرِكُ بِهِ شَيْئًا وَتُقِيْمُ الصَّلَاةَ الْمَكْتُوْبَةَ وَتُؤَدِّيْ الزَّكَاةَ الْمَفْرُوْضَةَ وَتَصُوْمُ رَمَضَانَ قَالَ وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَا أَزِيْدُ عَلَى هٰذَا فَلَمَّا وَلَّى قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ "مَنْ سَرَّهُ أَنْ يَنْظُرَ إِلَى رَجُلٍ مِنْ أَهْلِ الْجَنَّةِ فَلْيَنْظُرْ إِلَى هٰذَا" رواه البخاري[2]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ఒక పల్లెవాసి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "స్వర్గానికి గొనిపోగల సత్కర్మల గురించి నాకు బోధించండి" అని కోరాడు. అందుకు దైవప్రవక్త (సల్లం) అతనికి "అల్లాహ్‌ను (మాత్రమే) ఆరాధించు. ఆయనకు సహవర్తులుగా మరెవరినీ నిలబెట్టకు, ఫర్జ్ నమాజుల్ని స్థాపించు, విధి దానం చెల్లించు, రమజాన్ మాసంలో ఉపవాసం పాటించు" అని ఉపదేశించారు. అంతా విన్న తర్వాత ఆ వ్యక్తి "దైవం సాక్షి! నేనిందులో నా తరఫు నుండి మరేమీ చేర్చను" అంటూ తిరిగి వెళ్ళిపోసాగాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) అతని వైపు చూపిస్తూ "స్వర్గవాసిని చూడాలనుకుంటున్నవారు ఈ పల్లెవాసిని చూడండి" అని అన్నారు. *(బుఖారీ)2*

---

1) *అల్లూలు వల్‌మర్జాన్ మొదటి భాగం, 9వ హదీసు*

2) *జుబైదీగారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 704వ హదీసు*